మహా పత్రిక
ANN తెలుగు
సోమవారం, హైదరాబాద్ | 21-07-2025





# రాలిన పూలరేకులు
## హిరోషిమ, నాగసాకి నగరాలు

– పి.శ్రీనివాస్ గౌడ్, 99494 29449

1945 ఆగష్టు 06,09 న అమెరికా జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాల మీద అణుబాంబు వేసింది. రాజకీయ, ఆర్థిక కారణాలు ఏమైనప్పటికీ ఈ దాడిలో సుమారు 1,29,000 మంది, ఆగష్టు 09,1945 న జరిగిన దాడిలో సుమారు 2,26,000 మంది అమాయక ప్రజలు, స్త్రీలు, పిల్లలు ప్రాణాలు విడిచారు. ఈ భీకర దాడి ఆనాటి జపనీయులు ఎవరూ మర్చిపోదామన్నా మర్చిపోలేనంత తీవ్ర విషాదాన్ని మిగిల్చిన సంఘటన. ప్రపంచ చరిత్రలోనే పెను విషాదాన్ని మిగిల్చిన ఈ దుర్ఘటన ఎంతో మంది మనుషుల హృదయాలను కదిలించి వేసింది. ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఈ చర్యను ముక్తకంఠంతో ఖండించారు.

ఈ మానవ విషాదాన్ని ప్రతిబింబిస్తూ అనేక రచనలు వెలువడ్డాయి. నవలలు, కథలు, చిన్న కథలు, వ్యాసాలు, కవితలు, తంకలు, హైకులు విరివిగా వచ్చాయి. ఈ దాడిని ప్రత్యక్షంగా చూసినవారు, దాడిలో గాయపడినవారు ఎంతోమంది తమ తమ అనుభవాలను రచనలుగా వ్యక్తీకరించారు.

**దానిలో భాగంగా రాసిన పుస్తకాలు -**

1.The Atomic Bomb : Voices from Hiroshima and Nagasaki, Editors : Kyoko and Mark Selden
2.CHILDREN OF THE ATOMIC BOMB : An American Physician's Memoir of Nagasaki, Hiroshima, and the Marshall Islands by JAMES N.YAMAZAKI with Louis B. Fleming వంటి పుస్తకాలు అప్పటి అసహాయుల ఆర్తనాదాలను నమోదు చేసాయి.

ముఖ్యంగా అందరి హృదయాలను కలచివేసింది వేలకువేల పసిపిల్లల మరణాలు. ఎందుకు తాము ఈ దాడికి గురయ్యామో, ఎందుకు ప్రాణాలు కోల్పోతున్నామో కూడా తెలియకుండా, బంగారు భవిష్యత్‌ను కోల్పోయిన పిల్లల మృతదేహాలను చూసి చలించని మనిషి లేడు. ఇక కవులు చలించకుండా వుంటారా..రచయితలు కదిలిపోకుండా వుంటారా?

అందుకే అప్పటి సంఘటన గురించి నమోదు చేసిన పిల్లల జ్ఞాపకాల సమాహారం ఈ కథనాలు ..ఈ తంకలు( Tanka) అప్పటి జపాన్ ప్రజల సామాజిక జీవనాన్ని, నైతిక వర్తనని, కుటుంబ బాంధవ్యాలని తెలుపుతాయి.

**అలాంటి తంకలు కొన్ని :**

1.రాత్రంతా
వినిపించిన మూలుగులు,
తెల్లవారుజామున ఆగిపోయాయి
బహుశా అతను
చనిపోయి ఉండవచ్చు
**– హాసెగవ సెయ్‌సకు**

2.ఈ పట్టణంలో మేము
కొరియన్ల పట్ల వివక్ష చూపాము
ఆకాశం నుండి అణు బాంబు
ఏ వివక్షా లేకుండా
పడిపోయింది
**- యునొ హరుకొ**

3.అణు బాంబు వల్ల
ఆమె చెవులు కాలిపోయాయి
నా చెల్లి
ఇక
చెవిపోగులు అడగదు
**- నిట్ట తకయొషి**

4.చేతులు జోడించి
నా స్నేహితుడు నీళ్ళు అడిగాడు,
కానీ నేను ఇవ్వలేకపోవడం,
నా జీవితం మొత్తానికి
పశ్చాత్తాపంగా మారింది
**- కొనొ చిజుకొ**

5.నా హృదయంలో
చనిపోయిన నా సోదరి
ప్రతిరూపం
ఎప్పటికీ
పదమూడేళ్ళే..
**– మసుయొక తొషికజు**

విస్మృత సాహిత్యం

# నాటక రచన, ప్రదర్శనలో దిట్ట గంగాధరయ్య



డా. సంగిశెట్టి శ్రీనివాస్, 98492 20321

దేశ స్వాతంత్ర్యానికి పూర్వం రచనలు చేసిన బీసీల గురించి పరిశోధన చేస్తూ ఉంటే తారసపడ్డ విస్మృత సాహితీవేత్త పులికాంతం గంగాధరయ్య. వీరశైవ `జంగమ కులానికి చెందిన ఈయన పదికి పైగా నాటకాలు, యక్షగానాలు, కీర్తనలు రాసిండు. స్వయంగా నాటకాలు వేసిండు. హరికథలు చెప్పిండు. కరీంనగర్ జిల్లా మెట్పల్లి తాలూకా కథలాపురంలో 1892లో జన్మించిండు. 1977లో చనిపోయారు. గంగాధరయ్య రచనలు జీవితంపై పరిశోధన చేసినట్లయితే 20వ శతాబ్దపు కరీంనగర్ సాహిత్య సొబగులు అందరికీ తెలుస్తాయి. ఈతని సోదరులు కూడా సాహితీవేత్తలే. వీరి గురించి తన 'కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర' సిద్ధాంత గ్రంథములో మలయశ్రీ ఇట్లా రాసిండు.

''వీరిదో నాటక బృందం ఉండేది. గంగాధరయ్య నాయక పాత్రధారిగా పలుగ్రామాల్లో నాటకాలు ప్రదర్శించారు. కవిగారి తమ్ములు నడిపి రాజయ్య, చిన్న రాజయ్య అన్నగారి నాటకాల్లో నటించేవారు. పెద్దరాజయ్య కవి. పలు కీర్తనలు, హారతులు, శ్రీరామానుజ శతకాది పద్యకవితలే కాక గంగాధరయ్య రచించి ప్రదర్శించిన స్వదేశీ నాటకాలు దశాధికం.'' అని పేర్కొన్నారు. వందేండ్ల కింద బీసీలు రాయడమే కాదు, నాటకాల్లోనూ, హరికథా గానం లోను మేటి అని నిరూపించిన వ్యక్తి పులికాంతం.

గంగాధరయ్య రచనలు: గయోపాఖ్యానము, భక్త అంబరీష, కుశలవ, భక్త రామదాసు, లక్ష్మణాపరిణయము, సీమంతినీ పరిణయము, రుక్మిణీ కళ్యాణము, శివకుమార నాటకము, కూకద మహారాజు చరిత్ర, హంసధ్వజ నాటకము, విరాట్ విశ్వబ్రహ్మం చరిత్ర, చిరుతొండ నాటకము. తాను శైవమతస్థుడైనప్పటికీ శివకేశవ బేధం లేకుండా రచనలు చేసిండు. ఈయన తన రచనలు వాటిని రాయించిన వారి పేరిట అంకితంగా చెప్పిండు. కుశలవ నాటకాన్ని దూళూరు పేరిట, రామదాసు నాటకాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూరు తాలూకాలోని మంధని గ్రామాంకితంగా, చిరుతొండనంబి నాటకాన్ని నిజామాబాద్ జిల్లా బోధను తాలూకా కూర్ధపల్లి జాగీరు పేరిట, శివకుమార నాటకాన్ని పెద మెటుపల్లి పేరిట అంకితం చేస్తూ రాసిండు.

చిరుతొండ నాటకాంత గద్యలో తన వివరాలను కవి ఇట్లా చెప్పుకున్నాడు. ''వ్యాఘ్రకాంతన్వయ సాగరామృత కరుండును, వీరశైవ మతోద్భవుండును, సిద్ధరామయ్య ప్రియశిష్యుదును, చెన్న వీరయ్య పౌత్రుండును, నాగయాఖ్య, లింగమాంబాగ్ర తనూభవుండును నగు గంగధరాఖ్య కవి వరునిచే రచింపబడిన'' అని ఉన్నది అని మలయశ్రీ గారు పేర్కొన్నారు. (కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర).

శివకుమార నాటక ఇతివృత్తము ధర్మరాజు కుమారుదు తాత కుమారుదు, మనవడు శివకుమారుడుకు సంబంధించినది. ఒకరోజు బసవేశ్వరుడు తన శిష్యులతో పాటు శ్రీశైలం వెడుతూ ధర్మరాజు పాలిత ప్రాంతంలో విడిది చేసిండు. అక్కడ నీటికి కటకటగా ఉండిరది. తమకు సరైన నీటి వసతి కల్పించలేదని బసవేశ్వరుడు ధర్మరాజుని శపించడానికి సిద్ధమవ్వగా అతడికి బాయి తవ్విస్తానని మాట యిచ్చి శాంతింప జేస్తాడు. అయితే మాట చెల్లించుకునేందుకు ఎంత తొవ్వినా నీటి ఊట లేక పోవడంతో చింతాక్రాంతుడైన రాజుని చూసి ఆకాశవాణి బలి కావాలని కోరింది. మొదట తననే బలి యిచ్చుకోవాలని అనుకొన్న ధర్మరాజు, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే తాను బతికి ఉండాలని కోరుకున్నాడు. ఇట్లా కొడుకు లేదా మనవణ్ణి బలి యివ్వాలని చేసిన ప్రయత్నము, ఆ తర్వాత భక్తికి మెచ్చి కథ సుఖాంతము కావడం ఇందులోని ఇతి వృత్తం. ఈ నాటకము ప్రారంభము ఇలా ఉన్నది.

**సీసమాలిక**

శ్రీలక్ష్మికరమయ్యి చెన్నొందు జిల్లా కరీంనగరమును ధరిత్రి యందు
పేరైన తాలూక పెదమెటుపల్లి తద్గ్రామ నివాసులై దనరుచున్న
బదునకులోత్ర సంభూతుండు శీలమంతుల వంశవార్ధి చంద్రుదు ఘనుడు
నరసింహులు సుతుండు నయగుణాన్వితుడు సత్కీర్తి పరుండు సద్వర్తనుడగు
ఛత్రయ్య సత్పుణ్య చరితుదాతని పుత్రులైన రాజయ్య కాంతయ్య ఘనులు
వీరలు సత్కీర్తి వెలయ శ్రీమత్కథల పురివాసుడయ్యు పెంపొందుచున్న
గంగాధరాఖ్య సత్కవిని రావించి యీ మేటు శివకుమార నాటకంబు
రచన జేయించిరిల మెచ్చరమ్ముగను

అట్టి సత్పుణ్యమతులు చేపట్టి యెపుదు
భోగభాగ్యములిచ్చి సంపూర్ణముగను
శాశ్వతంబుగ నేలు రాజేశ్వరుండు

కథలో బసవేశ్వరుడి ఆగ్రహాన్ని కవి సీస పద్యంలో ఇట్లా వర్ణించిండు.

సీ. కళ్యాణ పురినుండు ఘనుడు బసవేశుండు పన్నెండు వేల్ మహెశ్వరుల గూడి
శ్రీశైల యాత్రకై శీఘ్రమేగంగను మన వనంబున విడిరి మరియు చేసి
జలముకై వెదకి తజ్జలము లెచ్చట గనక శైవులు క్రోధులై శాపమివ్వ
దలచిన వారించి తద్బసవేశుండు నను బిలచి పలికెనో యనఘ యిచట
నీరములు లేవు మాకెంతొ జేరెశ్రమలు గానమే మేగివచ్చుతరి పూని యిచట
జలములుంటెనె టెని తజ్జలలేమి లేని యెడ మంచిగుండదో జాని యనుచు
నెంతొ నిష్ఠూరమాడి తానెగె గిరికి

తన గురువు సిద్ధరామయ్య, తాత చెన్న వీరయ్య, తల్లిదండ్రులు నాగయ్య, లింగమాంబలు అని శివకుమార నాటకము చివరలో ఇట్లా చెప్పుకున్నాడు. ''ఇది శ్రీ పరమేశ్వర చరణాలవింద మకరంద పానానందేందిరాయ మన మానసుండును వ్యాఘ్రకాంతాన్వయ సాగరామృత కరుండును వీరశైవ మతోద్భవుండును సిద్ధరామయ్య ప్రియశిష్యుండును చెన్న వీరయ్య పౌత్రుండును నాగయాఖ్య లింగమాబ గ్రతనూ భవుండునునగు గంగాధరాఖ్య కవి వర్యునిచే రచియింపంబడిన శివకుమార నాటకము సంపూర్ణము'' అని ఉన్నది.

ఈ నాటకాన్ని పెదమెట్పల్లి జాగీర్దారు శీలమంతుల ఛత్రయ్య, సికింద్రాబాద్లోని చందా నారాయణ శ్రేష్ఠి ముద్రాక్షరశాలలో 1949లో ముద్రిపించారు. వచనము, దర్వులు, కీర్తనలు, పద్యాలు, సీసమాలికలతో ఈ నాటకము నడిచింది. అందులో ఒక దర్వు ఇలా ఉన్నది.

దర్వు యేకతాళము.
''గిరిజా మనోహరా ననుబ్రోవా అరుదెంచవదేరా ॥గిరి॥
సరసీరుహోద్భవ పూజిత! సువిరాజిత! బుధసేవిత
కరుణామయత్మాకా ననుబ్రోవ అరుదెంచవదేరా ॥గిరి॥
మునిబాల పోషగిరీశ్వరా! పరమేశ్వరా! జగదీశ్వరా!
వనమాలి మిత్రమహేశ్వరా! యిటుజనుదెంచవదేరా ॥గిరి॥
వరశీలమంతుల ఛత్రయా! పరిపాలయా సుగుణాలయు
ధరపాల పెదమెటుపల్లీశ్వర ననుదరిచేర్చవదేరా ॥గిరి॥
అని పుస్తక ముద్రాపకుని స్తుతి ఉన్నది.

గంగాధరయ్య సోదరుదు పులికాంతం పెద్ద రాజయ్య కూడా నాటక కర్త. దేవాంగ నాటకము (1961), భద్రావతి కళ్యాణము (1975), హనుమంత శతకము అనే రచనలతో పాటు ఉయ్యాల పాటలు, కీర్తనలు, మేలుకొలుపు పాటలు, భజనలు, కోలాటం పాటలు, దండకం, మంగళహారతులు తదితరాలు వెలువరించిండు.

1995 ఆ ప్రాంతంలో మలయశ్రీ గారు పరిశోధన చేసిన సమయంలో కొన్ని ముద్రిత, మరి కొన్ని అముద్రిత ప్రతులు అందుబాటులో ఉండినాయి. ఇప్పుడు వాటి పరిస్థితి ఏంటనేది తెలియదు. ఏది ఏమైనా వీరి రచనలన్నీ సేకరించి ప్రచురించినట్లయితే వారి ప్రతిభ, భిన్న పార్శ్వాల్లో సృజించిన సాహిత్యం వెలుగులోకి వస్తుంది. వాటిని పరిశోధకులకు అందుబాటులోకి తెచ్చినప్పుడు మాత్రమే విమర్శ, విశ్లేషణ ఉంటుంది. ఇందుకు కరీంనగర్ మిత్రులు పూనుకుంటారని ఆశపడుతూ..


శ్రీరస్తు
శివకుమారనాటకము
గ్రంథకర్త:
గంగా ధరయ్య
కథలాపురము.
బందా నారాయణ శ్రేష్ఠి
బుక్ సెల్లర్ & పబ్లిషర్
జనరల్ బజార్, సికింద్రాబాద్.
1949
వెల 1-0-0

అస్సామీ కవితో కరచాలనం

# కవిత్వం అంటే – స్మృతి నిర్మాణం, కల్పన పునర్నిర్మాణం

అస్సాం రాజధాని గువాహటిలో వుంటున్న సీనియర్ పాత్రికేయుడు,కవి, రచయిత కుషాల్ దత్తతో కరచాలనం:


కుషాల్ దత్త

**1. మీ జన్మస్థలం, విద్యాభ్యాసం, కుటుంబ నేపథ్యం?**

నా జననం 1975లో (అధికారిక పత్రాల ప్రకారం 1976) బలమైన బ్రహ్మపుత్ర నదికి ఉత్తర తీరాన ఉన్న ఉత్తర అసోంలోని లఖింపూర్ జిల్లాలోని ధకువాఖాన ఉపవిభాగంలోని ఓ ప్రశాంతమైన గ్రామంలో జరిగింది. తాత్విక శాస్త్రంలో పట్టభద్రుడిగా, నా వ్యక్తిత్వం నా కుటుంబపు అనురాగ వాతావరణంలో మలిచబడింది. నా తండ్రి గణశ్యామ్ దత్త (1946-2010) ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా జీవితాన్ని గడిపారు. రచయిత కాకపోయినప్పటికీ, ఆయనకు సాహిత్యంపై గాఢమైన ప్రేమ ఉండేది. 1980లలో ఆయన సమకూర్చిన అసోం అంతటా, ముఖ్యంగా గువాహటిలో ప్రచురితమయ్యే పిల్లల పత్రికలు, పుస్తకాల కలెక్షన్, నాకు ఒక ధనసంపదగా మారింది. ఆయన ప్రోత్సాహంతో నేను ప్రతి పత్రికను చదివి ఉత్కంఠతో ఎదిగాను. ఆయన విద్యాభిమానమే నా దృష్టికోణాన్ని మలిచింది. నా రచనా ప్రేరణకు పునాది వేసింది. నా జన్మస్థలం ధకువాఖాన - ఇది నా సాహిత్యపు హృదయధ్వని. నా భార్య డా. సంగీత సైకియా - విశ్వభారతి యూనివర్సిటీలో భాషా భవనంలో అస్సామీ విభాగానికి అధిపతి. ఆమె అస్సామీ భాషకు శాస్త్రీయ హోదా కల్పించాలనే ఉద్యమానికి ప్రేరణగా నిలిచారు. ఆమె జ్ఞానం, శ్రద్ధ నా వ్యక్తిగత జీవితానికే కాదు, సాహిత్య ప్రస్థానానికి బలంగా నిలిచాయి.

**2. మీరు రచయిత/కవిగా ఎలా మారారు? ప్రేరణ ఏమిటి?**

కవిగా నేను నా ప్రాథమిక గుర్తింపును మౌలికంగా మలుచుకున్నప్పటికీ, కథలు, వ్యాసాలు, విమర్శలు, సంపాదకీయాలు కూడా రాస్తూ ఉంటాను. నా రచనా ప్రస్థానం బాల్యములోనే మొదలైంది. 1987లో ఏడవ తరగతిలో చదువుతున్నప్పుడు నా మొదటి కవిత రాసాను - అది సాంకేతికంగా కాకుండా స్వయమేకంగా వెలసిన భావప్రకటన. 1995లో నార్త్ లఖింపూర్ కాలేజీలో "బెస్ట్ లిటరరీ మాన్" బహుమతి అందుకున్న సమయంలో, రచనా పట్ల నా నిబద్ధత ముద్రితమైంది. ఇంటివాతావరణం, పాఠశాల, కాలేజీ - అన్నీ కలిపి నన్ను రచయితగా తీర్చిదిద్దాయి. కాలక్రమేణా రచన ఎంత క్లిష్టమో గ్రహించాను. రచనను మెరుగు పరచేందుకు, సాహిత్య చరిత్ర, సమకాలీన ధోరణులు, సమాజం, జానపద సంపద, నూతన తాత్విక ప్రవణతలు అన్నింటిని శ్రద్ధగా అధ్యయనం చేసాను.

ఈ గంభీరంగా ముంచుకునే పఠనం, అన్వేషణే నాకు రాగాన్ని, పంచభూతాన్ని ఇచ్చాయి. టీఎస్ ఎలియట్ ఒకసారి అన్నట్టు - "కవులు తమ మనోవ్యవస్థలకు, భావాలకు పదబంధాలు తియ్యాలని ప్రయత్నిస్తారు" - ఇది కవిత్వం ఎందుకు రాస్తారు అన్న ప్రశ్నకు ప్రాథమిక సమాధానం. కాని కవిత్వం అంటే ఒకే ఒక్క కారణమేనా? "నేను ఎందుకు రాస్తాను" అనే ప్రశ్నలోని "నేను" అన్న పదాన్ని "మనము"గా మార్చవచ్చు. కేవలం కవిత్వం కాకుండా మొత్తం సాహిత్యం పట్ల కూడా ఈ ప్రశ్న వర్తిస్తుంది. వేల మంది రచయితలు - అనేక భాషల్లో, అనేక ప్రాంతాల నుంచి - ఈ ప్రశ్నకు తమ తమ దృక్కోణాలనుపట్టి సమాధానం అందించే ప్రయత్నం చేశారు. సాహిత్య సత్యం అంటే ఒక సూత్రం కాదు. 2+2 = 4 అనేదిలా ఖచ్చితంగా ఉండదు. కొన్ని సందర్భాల్లో అది 3, 2, లేదా 5, 6 అవుతుంటుంది. ప్రతీ రచయిత తన అనుభవాల, సామాజిక స్థితిగతుల ఆధారంగా రచనా ఉద్దేశాన్ని వేరుగా భావిస్తాడు. ఎందుకంటే - "మనిషి మనిషికి భిన్నం." కవిత్వం నాకు "కల్పవృక్షం". అది ఒక సంపూర్ణ సృష్టి కల్పన. నేనేమిటంటే, ఆ కల్పవృక్షాన్ని కల్పించే ఒక సూక్ష్మ ధూలికణం. లక్ష్మీనాథ్ బెజ్‌బరోవా నుంచి కార్ల్ సెగన్ చెప్పిన "Pale Blue Dot" వరకూ ఒక శూన్య బిందువు. ఈ ప్రశ్నకు నా కవితాత్మక సమాధానం:

**3. మీరు ఇష్టపడే సాహిత్య ప్రక్రియ ఏది? ఎందుకు?**

కవిత్వమే నాకు అత్యంత ప్రీతికరమైన ప్రక్రియ. ఎందుకంటే - దీనికి సంబంధించిన వివరణ రెండో ప్రశ్నలో నేను విశదంగా ఇచ్చాను.

**4. మీరు ద్విభాషా రచయితరా? ఏ భాషలో సౌకర్యంగా వ్రాయగలరు?**

నేను ద్విభాషా రచయితను కాదు. కొన్ని భాషల్లో మాట్లాడగలను కానీ, నా సృజనాత్మక ప్రకటన పూర్తిగా అసోమీ భాషలోనే ఉంటుంది. అది నాకు భావాల, భావోద్వేగాల పూర్తి స్వేచ్ఛనిస్తుంది.

**5. ఇప్పటివరకు మీరు ప్రచురించిన పుస్తకాలెన్ని? మీ రచనల ఆత్మ ఏమిటీ?**

ఇప్పటి వరకూ ఎనిమిది కవితా సంకలనాలు, మూడు నాన్‌ఫిక్షన్ గ్రంథాలు, ఒక ఈబుక్, ఏడు సంపాదిత గ్రంథాలు, ఐదు పాఠ్యపుస్తకాలు, ఆరు పత్రికలు సంపాదించాను. ఆత్మ అంటే - ఒక పదం: "పదం." ఒక వాక్యంలో - "పదబంధంలో భావం, మేధస్సు, స్మృతి, కల్పనల సమన్వయం - అదే నా రచనా జీవం."

**6. మీకు కవిత్వం అంటే ఏమిటి? దానిపై మీ నిర్వచనం చెప్పండి.**

కవిత్వం అంటే - స్మృతి నిర్మాణం, కల్పన పునర్నిర్మాణం. భాషా పరిమితుల్ని దాటి భావనల విస్తరణకు కవిత్వం ఒక అద్భుత సాధనం. నా దృష్టిలో అది కల్పవృక్షం - నా అస్తిత్వపు మూలమూలాల్లోనూ పరిపూర్ణమైన కల్పన శక్తి.

**7. ప్రస్తుత అసోమీ సాహిత్యంలో ఏ ధోరణులు ఉన్నాయి?**

అసోమీ సాహిత్యం ప్రస్తుతం అత్యంత వికాసశీల దశలో ఉంది. పారంపర్యాన్ని ఆధునికతతో మేళవిస్తూ, సాహిత్య తాత్విక ప్రవాహాలు, సైన్స్ ఫిక్షన్, ఉపజాతీయ, సామాజిక కథనాలు విస్తరిస్తున్నాయి. డిజిటల్ మీడియా ప్రభావం, జానపద పునరుజ్జీవనంతో పాటు, బహుళ మేధోమండలాల నుండి పరస్పర సాహిత్య ఆదానప్రదానాలు, విమర్శ, అకాడెమిక్ పరిశోధనలు - ఇవన్నీ సాహిత్య రంగాన్ని శక్తివంతం చేస్తున్నాయి.

**8. మీరు పొందిన పురస్కారాలు?**

1. ఉత్తమ సాహిత్య విద్యార్థి బహుమతి (1995-96, నార్త్ లఖింపూర్ కాలేజ్)
2. జూనియర్ ఫెలోషిప్ (2002-04, భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ)
3. మునిన్ బర్కొటోకి అవార్డు (2003) - ఈలెక్ట్రానిక్ చరాయ్ కవితా సంపుటికి
4. కథమలిత సాహిత్య అవార్డు (2011)
5. శ్రీజన్ సాహిత్య సన్మాన్ (2013)
6. ప్రదీప్ కుమార్ బరువా బోటా (2022)

**9. మీ కవితల నుంచి ఇష్టమైన కొన్ని పంక్తులు చెప్పండి:?**

1 "ఇంటి గాలిని మోస్తూ గర్జన చేస్తూ రాత్రంతా గుడ్డలు విప్పుతూ నాట్యం చేసిన ఆమె" [వర్షం, 1997]
2."ప్రేయసీ! ఈ ఎరుపెక్కిన మధ్యాహ్న సూర్యుడి క్రింద నీ తెల్లగా తులిపులాంటి గుర్రాన్ని కట్టెయ్యి" [గోల్డెన్ ఈగల్, 1997]
3. "నీ ప్రవాహం మారిన నీరు లాగా నువ్వు ఎప్పటికీ ఆలోచించినదే అయివుండావా?" [బయా పక్షి గూటి, 2000]
4. "నిండి ఉన్న వరి పొలాలు నీటిలో మునిగిపోయి మా వైపు చూస్తూ నిశ్చలంగా ఉన్నాయి ఏమంత భరించగలమూ? వెళ్లు... కోయించు." [నీటిలో పుట్టింది, 2001]
5. "ఆమె తప్పిదం - నదిలో తనను చూడటానికి వెళ్లింది ఆ నదిదేవుడు ఆమెను లోతులోకి లాగేశాడు" [మామిడి చిమ్మట్ల నీడ, 2004]
6. "ఎవ్వరూ ఎవరిలోని శూన్యతను నింపలేరు సూర్యుడు నీటిలో అస్తమిస్తాడు, నీటినుండే ఉదయిస్తాడు" [శూన్యత నుండి శూన్యత వైపు, 2005]
7. "తెలివైన గొర్రెల కాపరి తెలుసు - గూడు వేసిన పక్షి గూడు పగలకూడదని" [ప్రేమ, 2006]
8. "వర్షానికి అందరూ వాద్యం వాయించగలరు వర్షం మాత్రం కాదు" [వర్షపు చక్కెర తంతువు, 2020]
9. "అలక్ష్యమైన ఆవాల గింజల్లో ఎక్కడా కనిపించని ఊపిరి ఊపిరిని మొలకెత్తిస్తుంది - ఊపిరిని వాడుతుంది వసంతగ్రీష్మశరదృతుహేమంతం... మళ్ళీ వసంతం" [రాతి పువ్వు, 2021]

ఇంటర్వ్యూ: సాహిత్య రత్న
- డాక్టర్ పెరుగు రామకృష్ణ
98492 30443

## ఇది 1941 నుంచి 1943 లేదా 2023..


మౌమితా ఆలం

నా స్నేహితురాలా,/
స్నేహితుడా ఇది కాస్త
చెప్పు.
వేరియన్ ఫ్రై, పాల్
ఖాన్జుజో, ఆల్బర్ట్ లేక
మేరీ జేన్..
వీళ్లలో ఏ ఒక్కరిగా నైనా
నువ్వు మార గలవా ?
**
చూడండిటు! ఒక రాజకీయ నాయకుడు
న్యూస్ ఛానల్ లో ఏదో వండుతున్నాడు.
జూలో ఒక రాజు ఫొటోలు దిగుతున్నాడట.
దాహంగొన్న పిల్లవాడి నోట్లో ఒక టాక్సీ డ్రైవర్
నీళ్ళు పోస్తున్నాడట.
ఇవన్నీ యాంత్రికతను బద్దలు కొట్టే సంచలన
వార్తలన్న మాట!
కాదు..కాదు వార్తలను కప్పెట్టేసే వార్తలు!
**
ఇక్కడ చూడండి! వందేళ్ళ మదర్సా ఒకటి
కూల్చివేయ బడుతూ ఉంటుంది.
భారతందేశంలో ఉండాలనుకుంటే..
అంటూ జనం అరుస్తూ ఉంటారు.
ఆ బెదిరింపు నినాదం అసంపూర్ణ వాక్యంలా
ఆగి పోతూ సాగిపోతుంటుంది.
నినాదం పూర్తియ్యేలోపలే
పుస్తకాలు బూడిద కుప్పలైపోతాయి.
**
పూర్వం కూడా పుస్తకాలు ఇలాగే కాల్చివేయ బడ్డాయి.
జనం గ్యాస్ చాంబర్స్ లో దహించి వేయబడ్డారు.
అదే ఒక భూమిక..ఒక ప్రారంభం!
ఇక ఇప్పుడు రువాండా రేడియోలో
బద్దలవుతున్న వార్త ఏంటంటే..
ఇద్దరు కరడు గట్టిన మాఫియా నేరస్థులు
కెమెరా ముందే ఎన్కౌంటర్ కాబడ్డారు.
చూసారా విజయోత్సవాలు.. ఓహ్!
విన్నారా టపాకాయల మోతలు!
**
అసలు విషయం ఏమిటంటే.. అవాంఛ నీయమైన
మనుషులను, చెద పురుగులలాంటి వాళ్లను
చంపేయాలి అంతే!
ఏమనుకుంటున్నారు?
ఇది పుస్తకాలు ఇచ్చే జ్ఞానం మాత్రం కాదు!
కానీ వార్తలు,గుంపులుగా మారిన మనుషుల ద్వారా
మాత్రమే ఈ జ్ఞానం తెలిసేది!
**
మరి నువ్వు వేరియన్ ఫ్రైగా ఉండ గలవా?
కనీసం పాల్ లాగా,మేరీ లాగా?
పోనీ లిసా లాగా?
నా కోసం..నా స్నేహితుడా..నా కోసం వాళ్ళలాగా
మారగలవా చెప్పు?
**
ఎందుకోయి మౌనంగా ఉన్నావు?
చూడు..రువాండా రేడియోలో మరొక సంచలన వార్త
బద్దలవబోతున్నది విను కాస్త!
**
నోట్: హిట్లర్ క్రూరమైన నియంతృత్వ పాలనలో లో
వేరియన్ ఫ్రై పాల్ఖాన్జుజో, మేరీ జేన్,లిసా ఫిట్కోవీరంతా
మిగతా అందరు తిరుగుబాటు దారులు
కలిసి,అసాధారణ ధైర్యాన్ని,తిరుగుబాటును
ప్రదర్శించి,దాదాపు 2000మంది jews నీ మరణం
నుంచి కాపాడారు.అంతే కాదు ప్రఖ్యాతి గాంచిన హన్నా
అరెండ్ట్, ఆంద్రెబ్రెటన్, మార్క్ చాఘల్, మాక్స్ ఎర్నెస్ట్
లాంటి ప్రముఖులను కూడా వీరు హిట్లర్ మరణ
కబంధాల నుంచి రక్షించారు.

- అనుసృజన గీతాంజలి



## ...గుల్దస్తా...

బంగారు లంక
నేడు మామిడి
టెంక

ఉచితాల ఫలం
తల్లికి ఉరి
వేగుబలికి సరి
మూఢ నమ్మకం

శివ సాగరం

కెరటాల తాండవం
విప్లవ విల్లు

వగ్గాణి బజ్జీ
కారం మరమరాలు
పేదోపహారం

చితి కర్తృత్వం
కర్మకు ఆడబిడ్డ
కాదు లే చెడ్డ

రేడియమ్, 9291527757

## ఐనా ఒక నమ్మకం..

ఉదయాలు నగరాల మీద మూలుగుతున్నాయి
నమ్మకాల నడ్డి విరిగి మూల మలుపుల్లో కూలబడ్డాయి
కనురెప్పల మీద కలలు విశ్రమించాయి
నీడలు కుబుసాలు విడిచి నాట్యమాడుతున్నాయి
చిరుగు వస్త్రాల రంధ్రాల నుండి బయటికి వచ్చి అనాథ పిల్లలు

నడిరోడ్డు మీద ఎండ మడుగుల్లో ఈదులాడుతున్నారు
కూలీలు ఫలాలివ్వని చెట్టు కింద కునుకు తీస్తున్నారు
నిద్రలో నడిచే అలవాటుతో రాజకీయ నేతలు

పొగచూరిన బాటలో నడకలేస్తున్నారు
దారిమధ్యలో కూలడానికి సిద్ధంగా వున్న వంతెనలు
వంతెనల కింద ప్రవహిస్తూ బురద వాగులు
ఐనా..
కిటికీలు లేని గోడ పగుళ్లు సూర్య కిరణాల ఆశతో మేల్కొనే
వున్నాయి..!

- డా. రూప్ కుమార్ డబ్బీకార్,
91778 57389

## రచనలకు ఆహ్వానం

సాహిత్య పేజీ కోసం కవులు, రచయితల నుండి కథలు, కవిత్వం, సాహిత్య వ్యాసాలు, పుస్తక సమీక్షలు మొదలైనవి..
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp 9247580946

## పుస్తక సమీక్షల కోసం...

తమ కొత్త పుస్తకాలను రెండు ప్రతులను ఈ దిగువ చిరునామాకు పంపించగలరు.
43/A, MLA Colony, Road No. 12,
Banjara Hills, Hyderabad. Telangana- 500034.

# సాయి నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ మహా:** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్,ఒకటవ డివిజన్ పరిధి లోనీ సాయి నగర్ కాలనీ లో సీసీ కెమెరాలు,మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం లో 12 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని సబితా రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం లో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిధులైన మంజూరును ఈ ప్రభుత్వం వచ్చిక నిలిపివేసిందని, అభివృద్ధి కి ఆటంకాలు సృష్టిస్తుందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. ఏ ప్రభుత్వం వచ్చిన అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ప్రజల అవసరాలను తీర్చాలని ఎమ్మెల్యే సబితా రెడ్డి తెలిపారు. రాష్ట్రం లో గంజాయి వాడకం అధికంగా పెరిగిపోయిందని,రియల్ ఎస్టేట్ పతనం అయిపోయిందని,ఉపాధి లేక చాలా మంది యువకులు గంజాయికి అలవాటు పడుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి ఆనంద్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్,లిక్కి కృష్ణారెడ్డి,ఏనుగు రామిరెడ్డి,బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పుట్టకళ్ల సంతోష్,అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్,వెంకటేష్, యశ్వంత్,శంకర్,సురేష్, నరసింహ,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ కళాశాల విద్యార్థిని అనుమానాస్పద మృతి

## ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ లభ్యం.. దర్యాప్తు చేపట్టిన హన్మకొండ పోలీసులు



**హన్మకొండ మహా;** హనుమకొండ నయింనగర్ లోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఓ ఉత్తమ విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందడం జిల్లాలో కలకలం రేపింది. మంచిర్యాల జిల్లాకు చెందిన మిట్టపల్లి శివాని (16) ఎం.పి.సి మొదటి సంవత్సరం విద్యార్థినీ, కళాశాల లోనే ఆత్మహత్య చేసుకోగా ఆసుపత్రికి తరలించే క్రమంలో కళాశాల ప్రాంగణంలోనే మృతిచెందింది. అయితే మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండానే కళాశాల యాజమాన్యం నేరుగా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి మార్చురీకి తరలించింది. ఈ చర్య పై శివాని కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థుల లోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. కాగా ఘటనాస్థలంలో ఒక సూసైడ్ నోట్ కూడా లభించగా అందులో కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాల్సింది అంటూ శివాని తన మనోవేదనను వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ లేఖతో మరింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శివాని ఆత్మహత్యకు గల కారణాలను వెలికితీసేందుకు పోలీసులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. కళాశాల యాజమాన్యం నుంచి ఈ ఘటన పై ఇప్పటివరకు అధికారిక స్పందన రాకపోవడంతో విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఈ ఘటన పై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి.

**కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్**

ఎస్సార్ కళాశాలలో చదువుతున్న శివాని మృతి చెందడం బాధాకరమని ఆమె చాలా ఉత్తమమైన విద్యార్థిని అని ఇంటర్ లో కోర్సు విషయంలో మొదటి నుండి మానసిక ఒత్తిడికి గురైనట్లు తన తల్లిదండ్రుల అభీష్టం మేరకు ఎంపీసీ జేఈఈ మెయిన్స్ లో చేరిన శివాని సిక్ హాలిడేస్ నుండి కళాశాలకు తిరిగి వచ్చిన అనంతరం ఆమె మానసిక ఒత్తిడిని తట్టుకోలేక క్షణికావేశంలో ఆదివారం సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడినట్లు హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ వెల్లడించారు. శివాని మృతి పై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ చరవాణి లో తెలిపారు.



## అగ్రసేన్ బ్యాంక్ ను ప్రారంభించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావు

**రాజేంద్రనగర్, మహా :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధి, గగన్ పహాడ్ లో అగ్రిసేన్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, సేవలను ఆదివారం వైస్ చైర్మన్ నవీన్ కుమార్ అగర్వాల్ తో కలిసి, తొమ్మిదవ శాఖను తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఎల్లవేళలా అగ్రసేన్ బ్యాంకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. అతి తక్కువ వడ్డీతో రుణాలు అందించేందుకు అగ్రిసేన్ బ్యాంక్ ఉందన్నారు. ఈ బ్యాంక్ గగన్ పహాడ్ ప్రాంతంలో ఏర్పాటు చేసినందుకు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, శ్రీరాములు యాదవ్, వినయ్ రెడ్డి, పాండు యాదవ్, రవి, సంతోష్ గౌడ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నివాస గృహాల మధ్యలో నీటి శుద్ధి కేంద్రం వద్దు

## పలు కాలనీవాసులు ఆందోళనలు



**రాజేంద్రనగర్, మహా :** ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుంది. మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని కాలనీవాసులు అడ్డుకుంటామని హెచ్చరించారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ గంధం గూడా ఒకటో వార్డు పరిధిలో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేపట్టొద్దని కేకే నగర్, విగ్నేశ్వర నగర్, బృందావన్ కాలనీ, రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ నగర్ కాలనీసులు ప్లే కార్డులు చేత భూని కాలనీలలో ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఆందోళనకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి మద్దతు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందన్నారు. గంధం గూడ లోని పలు కాలనీలకు సంబంధించిన వారితో ముందుగా చర్చించి సమస్య సత్వర పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలన్నారు. కాలనీ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అన్నారు. కాలనీ మధ్యలో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయవద్దంటూ కాలనీ వాసులు ఆందోళన చేపట్టారు. కమిషనర్ ఉన్నత అధికారులు దీనిని గమనించి వేరేచోట ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సంబంధించిన బిఆర్ఎస్ నాయకులు మంద రవీందర్ రెడ్డి, నాగరాజు, రాజేష్, పలు కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులు నీటి సరఫరా బంద్

**వరంగల్ మహా;** వరంగల్ శివ నగర్ ప్రాంతం లో డక్ట్ నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ మార్చుతున్న నేపథ్యం లో రెండు రోజుల పాటు (సోమ, మంగళ వారాల్లో) నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా కాశీబుగ్గ సర్కిల్ ఇంచార్జ్ ఈ ఈ సంతోష్ బాబు నేడోక ప్రకటన లో తెలిపారు. ఈ కారణంగా 34వ డివిజన్ లోని అన్ని ప్రాంతాల తో పాటు 35 వ డివిజన్ పరిధి లోని ఎసి రెడ్డి నగర్ ప్రాంతం లోని మొత్తం ఏరియా తో పాటు నందూర్ బార్ హోటల్ లేన్,గంగా దేవి హోటల్ లేన్, ఎస్సీ వాడ, సిక్కు వాడ లేన్, పెద్ది మల్లా రెడ్డి నగర్ తో పాటు 38 వ డివిజన్ కు చెందిన రుద్ర మాంబ నగర్, పోచమ్మ టెంపుల్ లేన్, ఫోర్ట్ రోడ్ ప్రాంతాల్లో రెండు రోజులు (సోమ, మంగళ వారాలు) నీటి సరఫరా జరగదని అట్టి ప్రాంత వాసులు గమనించి బల్దియా కు సహకరించాలని ఇంచార్జి ఈ ఈ కోరారు.

# కాలేశ్వరం...శివోహం...శివోహం



**కాటారం, మహా :** కాశి కంటే వరి ముళ్ళంత ఎక్కువ.. కాళేశ్వర క్షేత్రం. కాశీ లో శివుడిని దర్శించుకుంటే పుణ్యం.. కాలేశ్వరంలో ముక్తేశ్వరున్ని స్మరించకుంటే ముక్తి. అత్యంత ప్రాశస్త్యం కలిగిన పుణ్యక్షేత్రం కాలేశ్వరం. ఓకే పానవట్టంపై ద్విలింగాలు ఉండడం ఇక్కడి ప్రత్యేకత. శ్రావణమాసం ఆదివారం సెలవు దినం కావడంతో కాలేశ్వరం కు భక్తులు పోటెత్తారు. రాష్ట్రం నలుమూలనల నుండే కాకుండా మహారాష్ట్ర చత్తీస్గడ్ దూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు వేకువజాము నుండి త్రివేణి సంగమ తీరం పుష్కర ఘాటులో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ప్రధాన దేవాలయంలో శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామికి గోదావరి జలాలతో పంచామృత అభిషేకాలు చేశారు. మారేడు పత్రి, కల్వ పూలతో శివునికి పూజలు నిర్వహించారు. సాధారణ దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉన్నారు. శుభానంద్ దేవి, సరస్వతి అమ్మవార్లకు భక్తులు కుంకుమ పూజలు చేశారు.



# అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల జాతర

## ఖానాపూర్‌లో బోనమెత్తిన ఆడపడుచులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఖానాపూర్ గ్రామంలో అంగరంగా వైభవంగా బోనాల జాతర కొనసాగింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో పోచమ్మ బోనాలను గ్రామంలోని ప్రజలు, కులాలకతీతంగా ఎంతో భక్తిశ్రద్ధలతో పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. గ్రామంలోని ఆడపడుచులు బోనమెత్తి, శివశక్తుల పాటలతో పోతురాజుల విన్యాసాలతో, డప్పుల మోతతో ఎంతో వైభవంగా ఆడపడుచులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం గ్రామంలోని యువకులు అమ్మవారికి బ్యాండ్ బాజాలతో, తొట్టేల ఊరేగింపు కొనసాగించారు.

# జీవితంలో స్నేహబంధం మరచిపోలేని గుర్తులు:ఎమ్మెల్యే



**ఆమనగల్లు, మహా:** స్నేహితుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నివాసంలో పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరూ స్నేహపూర్వకంగా కలిసి మెలిసి ఉండాలని కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ కలిసిమెలిసి ముందుకు వెళ్లాలని సూచించారు.జీవితంలో స్నేహబంధం మరచిపోలేని గుర్తులు అని తెలిపారు.అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనదన్నారు. . మంచి స్నేహితుడు ప్రతివ్యక్తికి ఒక్కరు ఉన్నా ఎంతో భరోసాగా ఉంటుందన్నారు. తమ కష్టసుఖాలను పంచుకొనే స్నేహితుడు ఉన్నప్పుడు మనలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,పర్వత్ రెడ్డి కేశవులు, రాజేష్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి,జగన్ గౌడ్,రమేష్ గౌడ్, యాదయ్య వినోద్,కిషోర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**స్నేహం సమాజ అభివృద్ధికి పునాది : డిసిసి అధికార ప్రతినిధి - గూడూరు శ్రీనివాస్ రెడ్డి**

కడ్తాల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా స్నేహబంధం, ఐక్యత విలువలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు, యువ నాయకులు మాట్లాడుతూ స్నేహం అనేది కేవలం వ్యక్తుల మధ్య ఉన్న బంధమే కాకుండా సమాజాన్ని ఐక్యం చేసే శక్తి, పరస్పర నమ్మకం, గౌరవం, సహకారం ఉన్నప్పుడు మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థాపన నుంచి ఈ విలువలనే ముందుకు తీసుకెళ్తూ దేశాన్ని ఏకం చేసే బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు. స్నేహం అంటే కేవలం ఆహ్లాదం మాత్రమే కాదు, అది బాధ్యత కూడా అని అన్నారు. సమాజం కోసం కలిసి పనిచేయాలనే ఆలోచనతో ముందుకు సాగితే నిజమైన స్నేహబంధం సార్థకం అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, పిప్పళ్ల యాదయ్య, అజ్గర్ అలీ, జాంగిర్ అలీ, బుచ్చయ్య, రాజేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శ్రీను, రమేష్ నాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కాటారంలో మహిళల ఫ్రెండ్ షిప్ డే వేడుకలు



**కాటారం, మహా :** స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల స్నేహమేరా జీవితానికి నీడనిచ్చే తోడుగా అన్నాడో ఒకవి... స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం... పాటను గానం చేస్తూ కాటారం మండల కేంద్రంలో మహిళలు ఆదివారం అంతర్జాతీయ ఫ్రెండ్ షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ ఒకచోట సమావేశమై శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫ్రెండ్షిప్ డే బ్యాండ్ ను కట్టుకున్నారు. మహిళలంతా సామూహికంగా కేక్ కట్ చేశారు.స్నేహబంధంపై ఒకరికొకరు మాట్లాడుకున్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా స్నేహబంధాన్ని విడనాడ వద్దని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మద్ది నీరజ, పవిత్రం నిర్మల, మద్ది శ్రీదేవి, మద్ది విజయలక్ష్మి కలికోట కల్పన, దారంజ్యోతి, కముటాల రాధ, పల్లెపాటి అరుణ, ఆయించ లహరి మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో రెడీమిక్స్ ప్లాంట్ల అక్రమ దందా

## చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు




**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ మున్సిపాలిటీ రెవెన్యూ పరిధిలోని 100 ఎకరాల పైచిలుకు ప్రభుత్వ భూములలో 111 జీవోను తుంగలోతొక్కి అనుమతులు లేకున్నా, పొల్యూషన్ బోర్డ్ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేసిన, ప్రభుత్వ భూములలో యదేచ్ఛగా కోకొల్లలుగా రెడీమిక్స్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఎత్తయిన కొండలను పిండి చేస్తూ వ్యాపారాన్ని దిగ్విజయంగా నడిపిస్తు, ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని గండి కొడుతూ ఇష్టానుసారం అధికార పార్టీ పేరు చెప్పుకొని కొందరు నాయకులు ఎవరికి తోచింది వాళ్ళు దోచుకుంటున్నారు. వందల ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఎన్నో రకాల వ్యాపారాలు ఇల్లీగల్ గా నడుస్తున్నాయి. ఇంత తతంగం నడుస్తున్న అధికారుల ఉలుకు పలుకు లేదు, అటుపక్క తొంగి చూడాలన్న ధ్యాసే లేకుండా పోయింది. కోత్వాల్ గూడ ప్రభుత్వ భూములలో కొత్త వ్యాపారం మొదలయ్యాయి అంటే అధికారుల జేబులోకి మ్యాయ్ మ్యాయ్ లు పోతున్నాయిఅన్నమాట. ప్రభుత్వ భూములలో యదేచ్ఛగా అందిన కాడికి దండుకుంటూ, మున్సిపాలిటీ పరిధిలోని కొందరు అధికార పార్టీ నాయకులు మాఫియాని నడిపిస్తున్నారు. అనుమతులు లేకుండా నడిపిస్తున్న రెడీమిక్స్ ప్లాంట్లను గతంలో పలుదపాలు పొల్యూషన్ అధికారులు విద్యుత్ సరఫర నిలిపివేసి సీజ్ చేశారు. ఎవరి అండదండలతో సీజైనా ప్లాంట్లు మళ్లీ నడుస్తున్నాయి. అధికారులంటే మర్యాద భయం లేకుండా పోయాయి. ప్రభుత్వ భూములలో 111 జీవోకు విరుద్ధంగా అక్రమంగా రెడ్మిక్స్ ప్లాంట్లు ఏర్పాటు చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పేదింటి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చిరు కానుకలు



**ఆమనగల్లు, మహా:** పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసానిస్తుంది. ట్రస్ట్ అధినేత మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పేదింటి ఆడపిల్ల వివాహానికి మేనమామ కట్నం కింద 21000 రూపాయిల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. ఆదివారం కడ్తాల్ మండలలోని గానుగమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాకు చెందిన నెనావత్ దేవి కిషన్ దంపతుల కుమార్తె మీనా వివాహానికి 21000 ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ చైర్మెన్ దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. దానికి తోడు మీనా వివాహానికి గ్రామపంచాయతీ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000, డైరెక్టర్ సేవ్య 5000 , మాజీ ఉపసర్పంచ్ శారద పాండు 25000, శ్రీను 10000 ,లక్ష్మణ్ 10000 శ్రీను 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించగా, రేఖ్య తండ గ్రామపంచాయతీ పరిధిలోని టాక్ రాజ్ గూడగ్రామపంచాయతీకి చెందిన వడ్త్యావత్ అనిత దేవుల దంపతుల కుమార్తె నిహారిక వివాహానికి ట్రస్టు ద్వారా 21000 వేల రూపాయలతో పాటు మేనమామ కన్నం కింద పట్టుచీరను కానుకగా అందించారు. కోట్య 10000 నిహారిక కు ఇచ్చారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ సులోచన సాయిలు మాజీ ఎంపీటీసీలు ప్రియా రమేష్ మంజుల చంద్రమౌళి,మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ,జగన్,నాయకులు రాములు, ధర్మ, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ,చందు, పాండు,రాజు,శ్రీకాంత్, మహేష్, చందర్, రాజేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహం చాలా గొప్పది



## మాజీ ఎమ్మెల్యే జైపాల్

**ఆమనగల్లు, మహా :** కడ్తాల మండల కేంద్రంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కడ్తాల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డిలతో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలకు కేక్ మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అన్నాడు ఓ సినీ కవి.. స్నేహం కట్టే గొప్ప ఏదీ లేదన్నారు. ఆపదొస్తే నేనున్నానని భరోసా ఇచ్చేది కష్టమొస్తే నీకేమీ కాదని భుజం తట్టేది ఎవరూ లేనప్పుడు అండగా నిలిచేది స్నేహితుడని అందుకే స్నేహం చాలా గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రమేష్ నాయక్, మంగళపల్లి నరసింహ, పోతుగళ్ల మహేష్, సిద్ధి గారి సురేష్, సిద్ధి గారి వెంకటేష్, కొప్పు శ్రీకాంత్, కంబాలపల్లి శ్రీకాంత్, నాగార్జున, సిద్ధి గారి వెంకటేష్, నాగరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

# స్నేహితుల ఔదార్యం

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితున్ని ఆదుకున్న తోటి మిత్రులు



**ఆమనగల్లు, మహా:** స్నేహితులు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్న సంఘటన తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.తోటి మిత్రునికి స్నేహితుల బృందం ఆర్థిక సహాయం అందించి ఆదుకుంది.ఇటీవల మీసాల మహేష్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పి ఎచ్ ఎస్ 200708 సంవత్సరంలో పదవ తరగతిలో కలిసి చదివిన మిత్రులు ఆదివారం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా నగదును అందించారు.తమతో పాటు చదువుకున్న తమ స్నేహితుడుకి,స్నేహితులు తమ తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి స్నేహానికి ఉన్న విలువను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమణి మహేష్ గౌడ్, మహిపాల్ గౌడ్,మీసాల మహేష్,దర్వుల మల్లేష్,కాకి శ్రీశైలం తదితరులు ఉన్నారు...

# ఘనంగా బీరప్ప బోనాలు

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామం లో బీరప్ప బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బీరప్ప స్వామికి భక్తిశ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు.మహంకాళి వేడుకల్లో కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్,మాజీ సర్పంచ్ సాలయ్య,శంకర్,వడ్డే గణేష్,వడ్డే వెంకటేష్, నరసింహ, మల్లయ్య,మహేష్,ఆంజనేయులు,శ్రీశైలం, శివ, పాపయ్య, జంగయ్య, మల్లయ్య, జంగయ్య, మహిళలు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

